# జాతీయ గిరిజనుల ఆర్థిక మరియు అభివృద్ధి కార్పోరేషన్ (ఎస్.ఎస్.టి.ఎఫ్.డి.సి)

# (National Scheduled Tribes Finance and Development Corporation (NSTFDC)

**లక్ష్యాలు (Objectives)**

i) గిరిజనులకు ఉపాధిని కల్పించడానికి మరియు వారి ఆదాయపు స్థాయిని పెంచడానికి వీలుగా ప్రధానమైన ఆర్థిక కార్యకలాపాలను గుర్తించడం.

ii) గిరిజనులు వినియోగించే నైపుణ్యాలను మరియు ప్రక్రియలను సంస్థాగతమైన మరియు చేసేపనిలో శిక్షణనివ్వడం వంటి వాటి ద్వారా అభివృద్ధి పరచడం.

iii) రాష్ట్రీయ నిధులను మళ్లించే (ఛానలైజింగ్) సంస్థలు (ఎస్.సి.ఏ.లు) ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి గా ప్రస్తుతం ఉన్న రాష్ట్ర/ కేంద్ర పాలిత గిరిజనుల ఆర్థిక మరియు అభివృద్ధి కార్పోరేషన్లచే నియమించబడి (నామినేట్), వాటిని ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. మరియు గిరిజనుల ఆర్థిక అభివృద్ధిని చేయడంలో నిమగ్నమై ఉండే ఇతర అభివృద్ధి సంస్థల నుండి మరింత సమర్ధవంతంగా సహకారాన్ని పొందగలిగేటట్లు చేయడం.

iv) ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. సహాయాన్ని పొందే పథకాల ప్రాజెక్టుల రూపకల్పనలోనూ మరియు అమలు చేయడంలోనూ ఎస్.సి.ఏ.లకు సహకరించడం మరియు వారి సిబ్బందికి అవసరమైన శిక్షణనివ్వడం.

v) గిరిజనుల ద్వారా చిన్నతరహా అటవీ ఉత్పత్తులను, వ్యవసాయ ఉత్పత్తులను మరియు ఇతర పెంచబడిన/తయారుచేయబడిన లేక సేకరించబడిన ఉత్పత్తుల సేకరణ మరియు అమ్మకాన్ని చేపట్టడానికి కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల స్వంత సంస్థలకు పెట్టుబడి మూలధనం అవసరాలను తీర్చడంలో ఆర్థిక సహాయాన్ని అందించడం.

vi) ప్రస్తుతం ఉన్న సంస్థల పనికి ప్రతిరూపాన్ని కలిగించే దానికంటే, నవీకరణం, ఆధునీకరించడం కోసం ప్రయోగాలు చేయడాన్ని ప్రోత్సహించడం.

**విధులు (Functions)**

i) అర్హత కలిగిన గిరిజనులకు ఆర్థికాభివృద్ధిని కలుగజేయడం కోసం, ఎస్.సి.ఏ. ల ద్వారా రూ//లు 10 లక్షల వరకూ ఖర్చయ్యే, ఆచరణీయంగా, అనువుగా ఉండి, ఉపాధిని కలిగించే పథకం (లు) /ప్రాజెక్టు(లు)కు, ఆర్థిక సహకారాన్ని అందించడం.

ii) అర్హత కలిగిన గిరిజనులకు నైపుణ్యాన్ని మరియు పారిశ్రామిక సంబంధిత కౌశల్యాన్ని వృద్ధి చేయడానికి శిక్షణా కార్యక్రమాలను చేపట్టడానికి ఎస్.సి.ఏ.ల ద్వారా ఆర్థిక సహకారాన్ని (గ్రాంటులను) కలుగజేయడం.

iii) కాలవ్యవధి ప్రకారం ఇచ్చే శిక్షణతో, ఎస్.సి.ఏ. అధికారుల నైపుణ్యాలను మెరుగుపరచడం.

**పథకాలు (SCHEMES)**

**కాలవ్యవధితో కూడి ఉండే ఋణం (TERM LOAN)**

**(i) యూనిట్ ఖర్చు:** ఒక యూనిట్/లాభాన్నిచ్చే కేంద్రానికి (ప్రాఫిట్ సెంటర్) రూ//లు 10 లక్షల వరకూ ఖర్చయ్యే, అనువుగా, ఆచరణీయమైన, పథకం (పథకాలు)/ప్రాజెక్ట్(లు)కు ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి.కాలవ్యవధితో కూడి ఉండే ఋణాలనిస్తుంది.

**(ii) అందించే సహాయం యొక్క పరిమాణం: (QUANTUM OF ASSISTANCE)** పథకం ప్రకారం ఎస్.సి.ఏ.లు తమ వంతు ఋణ భాగాన్ని మరియు అర్హతను బట్టి అర్థిక సహకారాన్ని (సబ్సిడీ) ఇచ్చే షరతుకు లోబడి ఉన్నతంవరకూ, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి పథకా(ల)నికి/ప్రాజెక్టు(ల)కు అయ్యే ఖర్చులో 90 శాతం వరకూ కాలవ్యవధితో కూడి ఉండే ఋణాన్ని ఇస్తుంది. ఇంకా బయటనుండి సహకారాన్ని పొందే అవకాశాలు, మార్గాలు ఏమైనా ఉంటే, అటువంటి వారితో ఎస్.సి.ఏ.లు ఆర్థిక సహాయంపై ఒప్పందాన్ని చేసుకోవడానికి ప్రయత్నించవచ్చు.

**(iii) పెట్టుబడి మూలధనం (WORKING CAPITAL):**

(a) రూ//లు 1 లక్ష వరకూ ఖర్చయ్యే పథకా(ల)నికి, మొత్తం పెట్టుబడి అవసరాన్ని అంతా ప్రాజెక్టు ఖర్చులో ఒక భాగంగా పరిగణించడం జరుగుతుంది.

(b) రూ//లు 1 లక్షకు మించి యూనిట్ ఖర్చుగా ఉండే పథకా(ల)నికి/ప్రాజెక్టు(ల)కు, పెట్టుబడి మూలధన అవసరం, పథకా(ల)నికి/ప్రాజెక్టు(ల) ఖర్చులో, 30 శాతం వరకూ, అటువంటి ఒక యూనిట్/లాభాన్నిచ్చే కేంద్రానికి (ప్రాఫిట్ సెంటర్) అత్యధికంగా రూ//లు 3 లక్షలకు లోబడి ఉండి, ప్రాజెక్టు ఖర్చులో ఒక భాగంగా పరిగణించబడుతుంది.

**(iv) ప్రారంభకుని (ప్రమోటర్) చే అందించబడే ఆర్థిక మద్దతు (PROMOTER's CONTRIBUTION):** ఒక యూనిట్/లాభాన్నిచ్చే కేంద్రానికి (ప్రాఫిట్ సెంటర్) అయ్యే ఖర్చులో ప్రారంభకుడిచ్చే తన వంతు అత్యల్పంగా ఇచ్చే మద్దతు (కంట్రిబ్యూషన్) (ప్రాజెక్టు ఖర్చులో శాతంగా)-

a) రూ//లు 1 లక్ష వరకూ, పలవంతం చేయనవసరం లేదు.

b) రూ//లు 1 లక్షకు పైబడి, మరియు రూ//లు 2.50 లక్షల వరకూ – 2 శాతం.

c) రూ//లు 2.50 లక్షలకు పైబడి, మరియు రూ//లు 5.0 లక్షల వరకూ –3 శాతం.

d) రూ//లు 5 లక్షలకు మించి – 5 శాతం.

**(v) వడ్డీ రేట్లు (INTEREST RATES)**

ఋణం సొమ్ము  వార్షిక వడ్డీ రేటు :

యూనిట్/లాభాన్నిచ్చే కేంద్రానికి (ప్రాఫిట్ సెంటర్) ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి యొక్క వాటాకు ఛార్జి చేయబడుతుంది. **

ఎస్.సి.ఏ.ల లబ్దిదారుడు (లు)

a) రూ//లు. 5 లక్షల వరకూ -- 3% – 6%.

b) రూ//లు 5 లక్షలకు మించి -- 5% - 8%

** పైన చూపబడిన వడ్డీరేట్లు స్లాబ్ ప్రాతిపదికపై ఉన్నవి కావు.

**(vi) తిరిగి చెల్లించే కాలవ్యవధి (REPAYMENT PERIOD)** :

(a) అత్యధికంగా 10 సంవత్సరాల లోపున, సరైన అప్పునిలుపుదల (మారాటోరియమ్) కాలవ్యవధితో సహా, ఋణం సొమ్మును త్రైమాసిక/అర్ధ సంవత్సర వాయిదాలలో, ఎలా అయితే అలా, తిరిగి చెల్లించవలసి ఉంటుంది,

(b) యూనిట్ యొక్క నగదును సంపాదించగలిగే స్తోమతను బట్టి మరియు కార్యకలాపాల స్వభావాన్ని బట్టి, ఈ పథకం యొక్క తిరిగి చెల్లింపు కాలాన్ని ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. నిర్ణయిస్తుంది.

(c) లబ్దిదారులకు అనుమతించబడిన తిరిగి చెల్లింపు చేసే కాలవ్యవధికి మించి ఒక సంవత్సరం వరకూ తిరిగి చెల్లించే కాల పరిమితిని ఎస్.సి.ఏ.లు అధికం (ఎక్స్ ట్రా) గా పొందుతాయి.

---

**బ్రిడ్జ్ ఋణం (BRIDGE LOAN)**

i) **యూనిట్ ఖర్చు (UNIT COST)**

ఒక యూనిట్/లాభాన్నిచ్చే కేంద్రానికి రూ//లు 10 లక్షల వరకూ ఖర్చయ్యే అవసరం ఉన్న పథకా(ల)నికి/ ప్రాజెక్టు(ల)కు అవసరమయ్యే నిధులలో ఉండే అంతరాన్ని పూడ్చడానికి, ఎస్.సి.ఏ.ల ద్వారా పథకా(ని)లకు/ ప్రాజెక్టు(ల)కు అందుబాటులో ఉండే ఆర్థిక సహాయం (సబ్సిడీ)/ మూల ధన ప్రోత్సాహకాలు మొదలైన వాటికి బదులుగా ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. చే బ్రిడ్జ్‌ఋణం కలుగజేయబడవచ్చు.

**వడ్డీ రేట్లు (INTEREST RATES)**: పైన A(v) లో వివరించబడినట్లుగా,ఇతర కాలవ్యవధితో కూడి ఉండే ఋణాల (టెర్మ్ లోన్స్) పై ఉండే వడ్డీ రేట్ల మాదిరిగానే ఈ బ్రిడ్జ్ ఋణంపై కూడా వడ్డీరేట్లు అలాగే సమానంగా ఉంటాయి.

**ii) తిరిగి చెల్లింపు చేసే కాలవ్యవధి (REPAYMENT PERIOD)**

ఎస్.సి.ఏ.కు ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. చే బ్రిడ్జ్‌ఋణం మొట్టమొదటిసారిగా విడుదల చేయబడిన తేదీ నుండి అత్యధికంగా 2 సంవత్సరాల లోపున, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. కు ఈ ఋణం తిరిగి చెల్లింపబడే లాగ ఎస్.సి.ఏ. చూడవలసి ఉంటుంది.

---

**మార్కెటింగ్ ను బలపరిచే సహాయం (MARKETING SUPPORT ASSISTANCE)**

గిరిజనుల ద్వారా అటవీ ఉత్పత్తులను, వ్యవసాయ ఉత్పత్తులను మరియు పెంచబడిన/ తయారు చేయబడిన ఉత్పత్తులు/సేవలు లేక ఉత్పత్తుల సేకరణ మరియు అమ్మకాన్ని చేపట్టడానికి కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వాల స్వంత సంస్థలకు మరియు జాతీయ స్థాయి సమాఖ్య/ లక్ష్యంగా పెట్టుకున్న బృందాలకు పెట్టుబడి మూలధనం అవసరాలను తీర్చడంలో ఆర్థిక సహాయాన్ని అందించడం.

**i) వడ్డీ రేట్లు (INTEREST RATES)**

a) ఎస్.సి.ఏ. ల ద్వారా లబ్దిదారులకు సహాయం.

: ii) ఇతర కాలవ్యవధితో కూడి ఉండే ఋణాల (టెర్మ్ లోన్స్) పై ఉండే వడ్డీ రేట్ల మాదిరిగానే ఈ మార్కెటింగ్ ను బలపరుస్తూ సహకరించడానికి అందించే ఆర్థిక సహాయంపై కూడా వడ్డీరేట్లు అలాగే సమానంగా ఉంటాయి.

b) ప్రత్యక్షంగా సేకరణ మరియు మార్కెటింగ్ చేయడంలో నిమగ్నమై ఉండే నిధులను మళ్లించే సంస్థలకు/సమాఖ్యలకు సహాయాన్ని అందించడం.

సేకరణ మరియు మార్కెటింగ్ కార్యకలాపాలను నిర్వహించేందుకు కేంద్ర/రాష్ట్ర/కేం.పా. స్వంతసంస్థలు/ /జాతీయ స్థాయి సమాఖ్యలు తీసుకున్న ఆర్థిక సహాయానికి, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. 7% వార్షిక వడ్డీను వసూలు చేస్తుంది.

iii) **తిరిగి చేసే చెల్లింపు (REPAYMENT)** :

చేపట్టిన కార్యకలాపాల స్వభావాన్ని బట్టి/వ్యాపారం జరుగుతూ ఉండే కాలపరిధిని బట్టి, తిరిగి చేసే చెల్లింపులపై ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. చే నిర్ణయం తీసుకోబడుతుంది.

---

**స్వయం సహాయక బృందాలు (ఎస్.హెచ్.జి. లు) SELF HELP GROUPS (SHGs)**

i) **యూనిట్ ఖర్చు (UNIT COST)** చేపట్టబోయే పథకా(ని)లకు/ప్రాజెక్టు(ల)కు, యూనిట్ ఖర్చు రూ//లు 25 లక్షల వరకూ ఉండే ప్రతీ ఒక హెచ్.ఎస్.జి.కు ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. ఆర్థిక

సహాయాన్ని అందిస్తుంది.

ii) **అందించే సహాయం యొక్క పరిమాణం(QUANTUM OF ASSISTANCE)**:ఒక యూనిట్ కు ప్రతి సభ్యుడు రూ//లు 50,000/-కు మించకుండా పెట్టుబడి పెట్టినప్పుడు, దీనికి లోబడి,

పథకం/ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో 90% వరకూ కాలవ్యవధితో కూడి ఉండే ఋణాన్ని (టెర్మ్ లోన్) ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. ఇస్తుంది.

iii) నిధులను మళ్లించే సంస్థలు (ఎస్.సి.ఏ.లు) ఋణంలో తమ వంతు వాటాను ఇవ్వడం మరియు వారి నిబంధనల కనుగుణంగా అర్హత ఉన్న ఆర్థిక సహాయాన్ని (సబ్సిడీ)

ఏర్పాటు చేయడం/ అందించడానికి ఇది అదనంగా లోటడి ఉంటుంది. ఇంకా బయట నుండి సహకారాన్ని పొందే అవకాశాలు, మార్గాలు ఏమైనా ఉంటే, అటువంటి వారితో ఎస్.సి.ఏ.లు ఆర్థిక సహాయంపై ఒప్పందాన్ని చేసుకోవచ్చు.

iv) **పెట్టుబడి మూలధనం (WORKING CAPITAL)** పథకం/ప్రాజెక్టు కయ్యే ఖర్చులో 30% వరకూ పథకం/ప్రాజెక్టు ఖర్చులో ఒక భాగంగా పరిగణించబడుతుంది.

v) **ఎస్.హెచ్.జి.ల నుండి ఇవ్వబడే కనీస మద్దతు (MINIMUM CONTRIBUTION FROM SHG's):** ప్రాజెక్టు/పథకం యొక్క ఖర్చులో 10% చొప్పున.

vi) **వడ్డీ రేటు (INTEREST RATE)**: ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. @ 5% వార్షిక వడ్డీని ఎస్.సి.ఏ.ల నుండి (ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. వాటా పై) వసూలు చేయగా, ఎస్.సి.ఏ.లు తిరిగి ఎస్.హెచ్.జి. ల వద్ద నుండి వార్షిక వడ్డీని 8% వసూలు చేయవచ్చు.

vii) **కొత్తవి/ప్రస్తుతం ఉన్న, లాభాన్నార్జించే ఎస్.హెచ్.జిలు (NEW/ EXISTING PROFIT MAKING SHG's):** ఎస్.సి.ఏ. ల ద్వారా, గిరిజనులకు ఉన్న ఆదాయపు పరిమితికి వారు లోటడివుండి, ప్రాథమిక నిబంధనలను పాటించి ఉన్నప్పుడు, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి అటువంటి ఎస్.హెచ్.జి.లకు సంబంధించిన అనువైన, ఆచరణీయమైన యూనిట్(ల)కు ఆర్థిక సహాయాన్నందిస్తుంది

viii) <u>గమనిక (Note)</u>: రు. 10 లక్షల వరకూ యూనిట్ ఖర్చుగా ఉన్న, కాలవ్యవధితో కూడి వుండే ఋణాలనిచ్చే పథకం క్రింద వర్తించే ఇతర ఋణాలనిచ్చే నిబంధనలకనుగుణంగా ఉన్నప్పుడు, అట్టి నిబంధనలు ఎస్.హెచ్.జి.లకు నిధులను సమకూర్చడంలో కూడా వర్తిస్తాయి.

---

**స్వయం సహాయక బృందాలకు సూక్ష్మ ఋణాల పథకం (ఎమ్.సి.ఎస్)**
**(MICRO CREDIT SCHEME (MCS) FOR SELF HELP GROUPS (SHGs)**

ప్రస్తుతం లాభాన్ని ఆర్జిస్తూ ఉండే స్వయం సహాయక బృందాల ద్వారా స్వయం ఉపాధిని కలిగించే వ్యాపారానికి/కార్యకలాపాలకు మాత్రమే అర్హత ఉన్న గిరిజనులకు చిన్న తరహా ఋణాలను ఇవ్వడానికి ఈ పథకం ఉద్దేశింపబడింది.

.

**i) అందించే సహాయం యొక్క పరిమాణం (QUANTUM OF ASSISTANCE)**:

a) సభ్యులకు రూ॥లు 35,000/-నూ మరియు ఎస్.హెచ్.జి.లకు అత్యధికంగా రూ॥లు 5 లక్షలనూ ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. ఋణాలుగా అందిస్తుంది. అర్హత ఉన్నంత మేరకు, మార్జిన్ సొమ్మును/
సబ్సిడీ సొమ్మును, లక్ష్యంగా పెట్టుకున్న బృందాలకు, వారి నిబంధనల మేరకు ఎస్.సి.ఏ.లు

మరియు మిగిలిన సొమ్మును, ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి కాలవ్యవధితో కూడి ఉండే ఋణం (టెర్మ్ లోన్) గానూ, అందిస్తాయి.

b) ఎస్.సి.ఏ./లు మార్జిన్ సొమ్మును/సబ్సిడీ ఋణాన్ని అందించలేని పక్షంలో, అవసరమైన కాలవ్యవధితో కూడి ఉండే ఋణంగా 100% వరకూ ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి, అందిస్తుంది.

ii) **మరల, మరల ఇచ్చే ఋణాలు (REPEAT LOANS):** సభ్యులకు ఎస్.హెచ్.జి. లు మరల మరల ఋణాలను ఇవ్వవచ్చును. అయితే, ఇంతకు ముందు ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. క్రింద ఉండే పథకాలకు తీసుకున్న ఋణం పూర్తిగా ఎస్.సి.ఏ.(ల)కు ఎస్.హెచ్.జి. లు చెల్లించివేసిన తరువాతనే తిరిగి ఎస్.హెచ్.జి.లకు ఎస్.సి.ఏ.లచే మరోసారి ఋణాలు ఇవ్వబడి, తిరిగి ఇవి ఎస్.సి.ఏ.లచే ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. కు చెల్లించబడతాయి.

iii) **వడ్డీ రేట్లు (INTEREST RATES):**

i. <u>ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. నుండి ఎస్.సి.ఏ.లకు:</u> ఎస్.సి.ఏ.ల నుండి ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. @ 3%
వార్షిక వడ్డీని వసూలు చేస్తుంది.

ii. <u>ఎస్.సి.ఏ. ల నుండి ఎస్.హెచ్.జి.లకు:</u> అర్హత కలిగి ఉన్న స్వయం సహాయక బృందాలనుండి
ఎస్.సి.ఏ. @ 6% వార్షిక వడ్డీని వసూలు చేస్తుంది.

iii. <u>ఎస్.హెచ్.జి.ల నుండి సభ్యులకు:</u> తమ సభ్యుల వద్ద నుండి ఎస్.హెచ్.జి. ఎంత వడ్డీని వసూలుచేయాలి అన్న విషయాన్ని సంబంధిత ఎస్.హెచ్.జి. ల సభ్యులు నిర్ణయించాలి. అయితి ఇది వార్షికంగా 15% కు మించి ఉండకూడదు.

iv) **తిరిగి చెల్లింపు చేసే కాలవ్యవధి (REPAYMENT PERIOD)**:

a) <u>ఎస్.హెచ్.జి. లనుండి ఎస్.సి.ఏ.లకు:</u> కార్యకలా(పం)పాలను బట్టి, ఎసి.సి.ఏ. చే తిరిగి చెల్లింపులుచేసే కాలవ్యవధి నిర్ణయించబడుతుంది. అయితే, ఎస్.హెచ్.జి.చే ఇవ్వబడిన ఋణం ఎస్.సి.ఏ.కు అత్యధికంగా 4 సంవత్సారాల లోపున తిరిగి చెల్లించాలి, 6 నెలల వ్యవధితో సరైన అప్పునిలుపుదల (మారాటోరియమ్) తో సహా, ఎస్.సి.ఏ.లచే ఎస్.హెచ్.జి. లకు నిధులను ఇవ్వడం మొదలైన తేదీనుండి ఎస్.హెచ్.జి.లు ఎస్.సి.ఏ.లకు అనుమతిని ఇవ్వవచ్చు.

**ఆదివాసి మహిళా సశక్తికరణ్ యోజన (ADIVASI MAHILA SASHAKTIKARAN YOJANA)**

అర్హులై ఉన్న ఆదివాసి మహిళలకు ఆర్థికాభివృద్ధి కోసం ఒక ప్రత్యేకమైన రాయితీతో కూడిన పథకం.

1. **యూనిట్ ఖర్చు (UNIT COST):**

   ఒక యూనిట్/లాభాన్నిచ్చే కేంద్రానికి రూ॥లు 50,000/- వరకూ అయ్యే పథకా(ల)నికి/ ప్రాజెక్టు(ల) ఖర్చును ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. కాలవ్యవధితో కూడి ఉండే (టెర్మ్ లోన్) ఋణంగా ఇస్తుంది.

2. **అందించే సహాయం యొక్క పరిమాణం (QUANTUM OF ASSISTANCE)**

   ఎస్.సి.ఏ.లు) ఋణంలో తమ వంతు వాటాను ఇవ్వడం మరియు వారి పథకం ప్రకారం అర్హత ఉన్న ఆర్థిక సహాయాన్ని (సబ్సిడీ) అందించడానికి లోబడి ఉన్నంత వరకూ, ఇటు వంటి పథకా(ని) లకు/ప్రాజెక్టు(ల)కు అయ్యే ఖర్చులో 90% వరకూ ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. కాల వ్యవధితో కూడి ఉండే ఋణం (టెర్మ్ లోన్) గా ఇస్తుంది. బయట నుండి సహకారాన్ని పొందే అవకాశాలు, మార్గాలు ఏమైనా ఉంటే, అటువంటి వారితో ఎస్.సి.ఏ.లు ఆర్థిక సహాయంపై ఒప్పందాన్ని చేసుకోవడానికి ప్రయత్నించవచ్చు.

3. **ప్రారంభకుని (ప్రమోటర్) చే అందించబడే ఆర్థిక మద్దతు (PROMOTER's CONTRIBUTION)**

   ప్రారంభకుని(ప్రమోటర్) వద్దనుండి కనీస ఆర్థిక మద్దతును బలవంతం చేసే అవసరం ఉండకపోవచ్చు.

4. **వడ్డీ రేటు (INTEREST RATE)**

   ఎస్.సి.ఏ.లనుండి ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి అత్యంత సౌకర్యం గల రాయితీతో కూడి వుండే వార్షిక వడ్డీ @ 2% గా వసూలు చేస్తుంది. చివరికి లబ్దిని పొందే మహిళా లబ్దిదారుల వద్దనుండి ఎస్.సి.ఏ.లు అత్యధికంగా వార్షిక వడ్డీ @ 4% గా వసూలు చేయవచ్చు.

5. **తిరిగి చెల్లింపు చేసే కాలవ్యవధి (REPAYMENT PERIOD):**

   (a) అత్యధికంగా 10 సంవత్సరాల లోపున, సరైన అప్పు నిలుపుదల (మారాటోరియమ్) కాలవ్యవధితో సహా, ఋణం సొమ్మును త్రైమాసిక/ అర్ధ సంవత్సర వాయిదాలలో, ఎలా వీలు అయితే అలా, తిరిగి చెల్లించవలసి ఉంటుంది.

   (b) యూనిట్ యొక్క కార్యకలాపాల స్వభావాన్ని బట్టి మరియు నగదును సంపాదించగలిగే స్థోమతను బట్టి ఈ పథకం యొక్క తిరిగి చెల్లింపు కాలాన్ని ఎన్.ఎస్.టి.ఎఫ్.డి.సి. నిర్ణయిస్తుంది.

   (c) లబ్దిదారులకు అనుమతించబడిన తిరిగి చెల్లింపుచేసే కాలవ్యవధికి మించి ఒక సంవత్సరం వరకూ తిరిగి చెల్లించే కాల పరిమితిని ఎస్.సి.ఏ.లు అధికం (ఎక్స్ ట్రా) గా పొందుతాయి.

-----------------------